# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


సంచిక : 325 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 8-1-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## నేడు విశాఖకు ప్రధాని మోడీ

ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం

**విశాఖపట్టణం,**
విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని

-మిగతా 2 లో




# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్

**న్యూఢిల్లీ, జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం

-మిగతా 2 లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైకోర్టు షాక్

- ఏసీబీ కేసులో క్వాష్ పిటిషన్ కొట్టివేత
- విచారణకు ఏసీబికి అనుమతించిన హైకోర్టు

**హైదరాబాద్‌జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు

-మిగతా 2 లో



## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

- బ్లాక్ మెయి రాజకీయాలకు భయపడేది లేదు
- ప్రభుత్వం తప్పలను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కేటీఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ

**హైదరాబాద్,జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప,

-మిగతా 2 లో

## దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్

- కేటీఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు



**హైదరాబాద్,జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని..

-మిగతా 2 లో



## సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్,**
ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును

-మిగతా 2 లో

## కాంగ్రెస్ అంటేనే కన్నింగ్



హామీల అమలుకు వంద కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,**
కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో అర్ధ గ్యారెంటీ అమలు, మిగతా గ్యారెంటీలకు అరవై షరతులు అని ఎద్దేవా చేశారు. అబద్ధాల కాంగ్రెస్‌లో అన్ని అరకొర గ్యారంటీలు, అర్ధ సత్యాలే అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అమలవుతున్నది ఒకే ఒక్క గ్యారంటీ.. అది మోసం అంటూ ఫైరయ్యారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి సంబంధించిన నిరసన సెగ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి తాకిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌ను ఎలా అమలుచేస్తున్నారో

-మిగతా 2 లో

## కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

నిర్మాత దిల్‌రాజ్‌తో కలసి ఆస్పత్రికి రాక

**హైదరాబాద్,జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.



-మిగతా 2 లో

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)

ముగించిన హైకోర్టు.. మంగళవారం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్దిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ములా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్దార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ కేసులో ఏసిబి వాదనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు కొద్దిసేపటిక్రితమే కెటిఆర్ క్వాష్ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కాగా, సోమవారం ఏసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కెటిఆర్ డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. తన లాయర్ ను ఏసిబి కార్యాలయంలోకి అనుమతించక పోవడంతో ఆయన విచారణకు హాజరవ్వకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలని మరోసారి ఎసిబి అధికారులు కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది.మరోవైపు, ఇదే కేసులో ఇవాళ ఈడీ విచారణ పిలవగా.. తనకు సమయం కావాలని కెటిఆర్ కోరారు. దీంతో ఆయనకు కొంత సమయం ఇస్తున్నట్లు తెలిపింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

(మొదటి తరువాయి)

మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.

కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది.

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన ఆనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

(మొదటి తరువాయి)

అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓటౌఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

# కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

(మొదటి తరువాయి)

బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న ’పుష్ప2’ బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

(మొదటి తరువాయి)

కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ సర్కార్.. కేటీఆర్ కంటే ముందుగానే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

(మొదటి తరువాయి)

వివరించేందుకు తెలంగాణకు ఎందుకు రావడం లేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రైతు భరోసాపై తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా రైతు భరోసాగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఇప్పుడు దానిపై కాంగ్రెస్ యూ టర్న్ తీసుకున్నదని పేర్కొన్నారు. 2024లో రైతులకు పెట్టుబడి సాయంగా విడుదల చేసింది గుండు సున్నానే అంటూ రాశారు. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామంటూ రూ.15 వేలపై సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారని పోస్టర్లలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

### తెలుగు పంచాంగం 8/1/2025, బుధవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:54
తిథి:
శుక్ల పక్ష నవమి
ప్రారంభం: జనవరి 7 ఉదయం 5:51
ముగింపు: జనవరి 8 ఉదయం 6:44
నక్షత్రం:
రేవతి
ప్రారంభం: జనవరి 7 ఉదయం 2:11
ముగింపు: జనవరి 8 ఉదయం 3:06
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 7:38 నుండి 9:13 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: మధ్యాహ్నం 12:21 నుండి 1:43 వరకు
యమగండం: ఉదయం 8:12 నుండి 9:34 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:29 నుండి 9:11 వరకు
మధ్యాహ్నం 2:50 నుండి 3:32 వరకు
వర్జ్యం: రాత్రి 9:24 నుండి 10:58 వరకు
పండితుల సూచన:
బుధవారం రోజున గణపతి పూజ శ్రేష్ఠమైన ఫలితాలను అందిస్తుందని ఆచార్యులు చెబుతున్నారు. విఘ్నేశ్వరునికి దుర్వా దళాలు సమర్పణ, మోదక నైవేద్యం, మరియు సంకటహర చతుర్థి వ్రతానుస్థానం ద్వారా అన్ని విధాలా విజయాన్ని సులభంగా పొందవచ్చు.

# తలకొండపల్లిలో రోడ్ల అభివృద్ధి నిధులు కోరుతూ వినతిపత్రం



**తలకొండపల్లి, జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల గ్రామంలో గ్రామీణ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని స్థానిక శాసనసభ్యులకు వెల్జాల కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏఎంసీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, జి శ్రీనివాస మూర్తి, ఎంఏ అజిత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వెల్జాల గ్రామం నరసింహస్వామి దేవాలయం గుట్ట నుండి వెంకటాపూర్ వరకు, ఆర్అండ్‌బీ రోడ్డు నుండి ఇశ్రాయపల్లి వరకు, మాదాయపల్లి నుండి జంగ బోయినపల్లి వరకు, మాదాయపల్లి నుండి బొమ్మరాశిపల్లి వరకు, చౌదర్పల్లి నుండి సంగాయిపల్లి వరకు, చౌదర్పల్లి నుండి గట్టుపల్లి వరకు, వెంకటాపూర్ నుండి మారేపల్లి గడ్డ తండా వరకు, అంతారం నుండి చిన్న ఆదిరాల వరకు, అంతారం నుండి లింగదాల రోడ్డు వరకు, జూలపల్లి నుండి చుక్కగుంట తండ వరకు, జూలపల్లి నుండి నిడదవోలు రోడ్డు వరకు, చందర్ రాండు నుండి నల్లరాల తండ వరకు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస మూర్తి, ఏ వెంకటరెడ్డి, శ్రీ చెన్నారెడ్డి, ఎండి రహీం, బి నర్సింలు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జైపాల్ రెడ్డి పేరు పై కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**కల్వకుర్తి, జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి స్వర్గీయ శ్రీ సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ క్షీరాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ జెడ్పీటిసి సభ్యులు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కల్వకుర్తి ముద్దు బిడ్డ, ఉత్తమ పార్లమెంటురియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును నాలుగు జిల్లాలను పూర్తిస్థాయిలో సస్యశ్యామలను చేసి వ్యవసాయ రంగంలో మరియు త్రాగునీరు సమస్యను తీర్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు పెట్టడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు టిపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ వస్పుల శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎంఏ ఖలీల్, టౌన్ అధ్యక్షులు వస్పుల మనయ్య, ఎంగళి ప్రసాద్, ఎంఏ అలీం, ఖాదర్, ఖాదర్ ఖాద్రి, కాలే మల్లయ్య, శ్రీ పాల్, అండెకర్ రాజశేఖర్, వాటర్ బాబా సురేష్, కండె సాయి, ఎన్ఎస్యూఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, మాసయ్య, నాజర్, మహేష్, సురేష్, మల్లేష్ నాయక్, పూసల కృష్ణయ్య, కోప్పు విజేందర్ సురేష్ మరియు మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలి

**– పెరుమాండ్ల సురేష్**



**తలకొండపల్లి, జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ద్వారా గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుటకై విటీసిజిఈటీ-2025-26 విద్యాసంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన వెలువడిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ, 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ గురుకుల పాఠశాలను రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పినట్లు తెలిపారు. ఇంగ్లీష్ మీడియాలో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి 2025 ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని జిల్లాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు 2024 డిసెంబర్ 21 నుండి 2025 ఫిబ్రవరి 1 వరకు ఆన్లైన్ లో అప్లికేషన్ చేసుకోవాలని, మరింత సమాచారం కోసం వెబ్ సైట్ ను సంప్రదించగలరని సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో ఉండే నిరుపేద నిరక్షరాస్యుల కుటుంబాలలో చదువుకునే పిల్లలకు ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవే రద్దు చేయాలని రైతుల విజ్ఞప్తి



**ఆమనగల్, జనవరి 7 (నీలగిరి ఎక్స్ప్రెస్)** ఆమనగల్ మున్సిపాలిటీ మూడవ వార్డు సాకిబండ తండా రైతులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి గ్రీన్‌ఫీల్డ్ హైవే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ రేడియేషన్ రోడ్డు పై అధికారులను మరియు సహచర మంత్రివర్గంతో చర్చించి నిర్ణయం తీసుకునేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని, రైతులకు తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ౦ైతులు తమ భూములను కోల్పోకుండా తగిన న్యాయం చేయాలని, గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులను ఆపాలని ఎమ్మెల్యేను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున రోడ్డు నిలిపివేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాండు, రాజా, రవిరాథోడ్, బాలు, గోపి, నార్యా, జయపాల్, దేవెందర్, మహేష్, మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న ఆదోజు శ్రీనివాసచారి



**వెల్దండ జనవరి 7 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలో ఈరోజు హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్దండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఆదోజు శ్రీనివాసచారి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ కార్యాలయం పై దాడి చేసి బిజెపి పార్టీ నాయకు లను తీవ్రంగా గాయపరిచిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని వెల్దండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఆదోజు శ్రీనివాసచారి డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వివరించడం జరిగింది రాష్ట్రంలో శాంతిభద్రత లు అదుపు తప్పయని ఎద్దే వచ్చేశారు అదేవిధంగా రాష్ట్రం నడిబొట్టునవున్న కార్యాలయం పై దాడి కార్యకర్తలపై దాడి హేమమైన చర్య అని ఇటువంటి దాడులకు పాల్పడితే తగిన మూల్యము చెల్లించుకోక తప్పదని వెల్దండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఆదోజు శ్రీనివాస్ చారి వివరించడం జరిగింది

## బీటీ రోడ్డుకు నిధులు మంజూరు

**చారగొండ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్** : చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామం నుండి వయా పోతే పెల్లి వెల్దండ వరకు 12. Km కిలోమీటర్లకు 10 కోట్ల. 80 లక్షలు మంజూరు చేయడం జరిగింది పంచాయతీరాజ్ శాఖ. మంత్రి.సీతక్క మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో నిధులు మంజూరు కావడం జరిగింది పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపడం జరిగింది జూపల్లి గ్రామ ప్రజలు సత్య హరిచంద్ర పౌండేషన్ అధ్యక్షులు రాములు యాదవ్ మాట్లాడుతూ వీరిద్దరి కృషి జూపల్లి గ్రామ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేనిది అనే వివరించడం జరిగింది

## రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో బీటీ రోడ్లకు నిధులు మంజూరు



**కల్వకుర్తి జనవరి 7 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు మీడియా సమావేశంలో కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ కల్వకుర్తి చారకొండ మండలాల్లోని వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి రూ91.50 కోట్లు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి చేస్తే అందరికీ మేలు జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల పేర్కొనడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో రోడ్ల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి కి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులు మంజూరు చేయడం పట్ల ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మరియు శ్రీకాంత్ రెడ్డి.కల్వకుర్తి వ్యవసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా%ష%/0 సంజీవ్ కుమార్ ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యాట నరసింహ తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డి ప్రభాకర్ రెడ్డి వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం.భూపతిరెడ్డి జూపల్లి సత్య హరిచంద్ర పౌండేషన్ అధ్యక్షుడు రాములు యాదవ్ పర్వత్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది

## కేజ్రీవాల్ కు అఖిలేష్ మద్దతు



**ఢిల్లీ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఢిల్లీలో సమాజ్వాదీ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి దూరంగా ఉండాలని సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. బీజేపీని ఓడించే ఆప్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని అఖిలేశ్ తెలిపారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రభావం చూపలేని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

## గ్రంధాలయ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన INTUC నాయకులు



**అచ్చంపేట జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అచ్చంపేట పట్టణంలో తెలంగాణ ఉద్యమ నాయకులు మరియు అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగపురం రాజేందర్ నాగర్ కర్నూల్ జిల్లా గ్రంధాల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మరియు శాలువ కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించిన INTUC నాయకులు ఈ కార్యక్రమంలో. INTUC తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ INTUC అచ్చంపేట పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ పాషా తాలూకా కార్యదర్శి వెంకటేష్ సలహాదారులు రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్




**మాడుగుల, జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కుబ్యతాండ గ్రామంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ జనవరి 9, 2025న ప్రారంభం కానుంది.

టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లకు ప్రథమ బహుమతిని దావురాజ్ బావోజీ యువకుడు అనిల్ నాయక్ ?40,116 నగదు బహుమతిగా ప్రకటించారు. రెండవ బహుమతిని మాజీ సర్పంచ్ భాషా నాయక్ ?20,116 నగదు బహుమతిగా ప్రకటించారు. షీల్డ్‌ను రాకేష్ నాయక్ అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్, కుబ్యతాండ ఎంపీటీసీ భారతి గోపీనాయక్, యువ నాయకులు శంకర్ నాయక్, సురేష్ నాయక్, రాజు నాయక్, హన్మంతు నాయక్, గణేష్ నాయక్, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొంటారు. టోర్నమెంట్‌ను గోపాల్ నాయక్ నిర్వహిస్తున్నారు

## మృతులకు నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వనపర్తి పట్టణం 7 వ వార్డు కు చెందిన కంచే రవిఅనారోగ్యంతో మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. వనపర్తి పట్టణం 24వ వార్డుకు చెందిన ఆనంద్ గౌడ్ అనారోగ్యం వల్ల మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకొని వారికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణం 32 వ వార్డు కు చెందిన బీ ఆర్ యస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సతీష్ తల్లి రుకునమ్మ మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకొని వారికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్ నందిమల్ల.అశోక్, కౌన్సిలర్ నాగన్న యాదవ్ ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్. రహీమ్, చిట్యాల.రాము, చిలుక సత్యం సాగర్ జోహెబ్ హుస్సేన్,అఖిలేందర్,నందిమల్ల.సుబ్బు, ముద్దు సార్,తోట.శ్రీను మల్లికార్జున స్వామిజ్ఞానేశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

## FEB 5న ఢిల్లీ పోలింగ్, 8న రిజల్ట్

**(నీలగిరి ఎక్స్‌ప్రెస్)ఢిల్లీ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల షెడ్యూలును ECI విడుదల చేసింది. ఒకే దశలో పోలింగ్ నిర్వహిస్తామని CEC రాజీవ్ కుమార్ తెలిపారు. JAN 10న నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. నామినేషన్లకు చివరి తేదీని JAN 17గా పేర్కొన్నారు. మరుసటి రోజే స్క్రూటినీ జరుగుతుందన్నారు. FEB 5న ఓటింగ్, FEB 8న ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

## ప్రథమ వర్ధంతికి హాజరైన శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి.



**ఎల్బీనగర్ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

అల్మాస్గూడ వాస్తవ్యులు గౌరోజు శశికాంత్ చారి మాతృమూర్తి శ్రీమతి గౌరోజు సవ్విజ్ఞ పరమపదించి నేటికీ సంవత్సరకాలం పూర్తి ఆయన సందర్భంగా సహస్ర కన్వెన్షన్ హాల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం పక్కన జిల్లెల్గుడాలో మంగళవారం జరిగినటువంటి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి హాజరై వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకొని వారి కుటుంబ సభ్యులను పరమర్శించడం జరిగింది. వీరితో పాటు కోశాధికారి బండోజు రవి చారి,మీడియా ఇన్చార్జి కుందనం రవి చారి , శశికాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాద్ నగర్ సి.హెచ్.సి ఆసుపత్రికి అదనపు నిధులు మంజూరు చేయండి


-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

షాద్ నగర్ నియోజకవర్గంలోని 30 పడకల కేశంపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి అలాగే షాద్ నగర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రికి అదనపు నిధులు మంజూరు చేయగలరని అరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. కేశం పేట్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రికి అదనంగా 22.80 లక్షల రూపాయలు కేటాయిస్తే ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. అలాగే షాద్ నగర్ లో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ ఆసుపత్రికి అదనంగా 5.31 కోట్ల రూపాయలు కేటాయిస్తే మార్చురి, మోడ్రన్ కిచెన్,మెకానికల్ లాండ్రి,కాంపౌండ్ వాల్,సీసీ రోడ్డు,పార్కింగ్ షెడ్,బయో మెడికల్ వెస్టేజి భవనం లాంటి నిర్మాణాలు పూర్తి అవుతాయని తెలిపారు.కేశం పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి అయితే నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే అదనపు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ 3కోటి 85లక్షల 61లక్షల 549లు



**ద్వారకా తిరుమల జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. స్థానిక ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో మంఖళవారం ఉదయం ఆలయ ఇన్చార్జి ఈ వో వేంద్ర త్రినాధ రావు ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 40 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపు లో శ్రీ వారికి నగదు రూపేణ రూ3,85,61,549లు ఆదాయం లభించినట్లు ఆలయ ఇన్చార్జి ఈవో త్రినాధ రావు తెలిపారు.అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 383 గ్రాముల బంగారం,12-008 కేజీల వెండి లభించినట్లు ఈ ఓ పేర్కొన్నారు. పాత నోట్లు 500(23),1000(4),2000(7), అలాగే 20 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ క్రమంలో అన్ని విభాగాల సూపర్డెంట్లు, ఆలయ సిబ్బంది, సేవకులు, పాల్గొన్నారు.

## కుంగ్ ఫు పోటీల్లో షాద్ నగర్ ఆక్స్ఫర్డ్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**షాద్ నగర్ జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

షాద్ నగర్ పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 38వ ఆల్ ఇండియా లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్‌షిప్ 2025 టోర్నమెంట్‌లో షాద్ నగర్ పట్టణానికి చెందిన ఆక్సిఫోర్డ్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.న్యూ పవర్ కుంఫు అకాడమీ మాస్టర్లు బాలరాజ్, హైమ్మద్ ఖాన్ మార్గదర్శకత్వంలో పోటీల్లో పాల్గొన్న ఈ విద్యార్థులు స్పైరింగ్ విభాగంలో అద్భుతంగా రాణించారు. ముఖ్యంగా, ఎండీ. ఫరకన్ అలీ తన ప్రతిభను చాటుకుని గోల్డ్ మెడల్ గెలుచుకుని ప్రశంసలు అందుకున్నాడు.ఈ సందర్భంగా పాఠశాల యజమానులు రిజ్వాన్ విద్యార్థిని ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా, ఫరకన్ తండ్రి రహమాత అలీ కూడా తన కుమారుడిని అభినందించి, తల్లిదండ్రులుగా పిల్లల్ని క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సహించాలని కోరారు.

## తమలపాకుతో ఆ సమస్యకు చెక్



**(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తమలపాకు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత సమస్యలకు తమలపాకు దివ్యౌషధంగా పని చేస్తుందట. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ. యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఆస్తమా నుంచి రక్షిస్తాయని డాక్టర్లు చెబుతున్నారు. రక్తంలోని షుగర్ లెవెల్స్‌ని అదుపులో ఉంచడంలో తమలపాకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

## రాచూర్ కు బిటి రోడ్డు నిధులు మంజూరు




**వెల్దండ జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు కావడం హర్షించదగిన విషయం వివరాల్లోకి వెళితే బిజెపి నాయకుల పోరాటపలతమే రాచూరు గ్రామం నుండి వెల్దండ మండల కేంద్రానికి బీటీ రోడ్డు మంజూరు కావడం జరిగిందని బిజెవైఎం బి సురేష్ రెడ్డి అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాచూరు గ్రామ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బీటీ రోడ్ మంజూరు కొరకు అనేక మార్గాల ద్వారా నిరసన కార్యక్రమాలు ఊరు ప్రజల సహకారంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే ఈ బీటీ రోడ్డు నిధులు మంజూరు కావడం జరిగింది అదేవిధంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అనేక పాదయాత్రలు నిర్వహించామని తెలిపారు ప్రజా ప్రతినిధులకు మండలాధికారులకు బీటీ రోడ్డు గురించి ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది బిజెపి పార్టీ కృషి కృషి ఫలితమే బీటీ రోడ్డు నిర్మాణ నిధులు అనే బెక్కరి సురేష్ రెడ్డి వివరించారు అదేవిధంగా రాచూరు వెల్దండ బిటి రోడ్డు గురించి నీలగిరి ఎక్స్ప్రెస్ వార్తా కథనం వెలుగులోకి తెచ్చిందని బెక్కరి సురేష్ రెడ్డి వివరించడం జరిగింది అదేవిధంగా రాచూరు వెల్దండ బీటీ రోడ్డు నిధులు మంజూరు కావడం పట్ల అధికారులకు ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తున్నానని బెక్కరి సురేష్ రెడ్డి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గణేష్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## బీటీ రోడ్డుకు నిధులు మంజూరు



**వెల్దండ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్**

: వెల్దండ మండల పరిధిలోని కంటోన్ పల్లి కి ఎన్నో సంవత్సరాలుగా చూస్తున్న రోడ్డు ఈరోజుతో గ్రీన్ కార్డు పడ్డది కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి.నారాయణరెడ్డి కృషితో కుప్పగాళ్ల నుండి కంటోన్ పల్లి వెల్దండ వరకు మంజూరు కావడం జరిగింది గ్రామ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి కి నారాయణరెడ్డి ధన్యవాదాలు తెలుపడం జరిగింది

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# అపూర్వ కలయిక అందరినీ ఆకట్టుకుంది




**వనపర్తి జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి జిల్లా కేంద్రంలో 1969-70 మల్టీ పర్పస్ లాస్ట్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నేడు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాశక్తి దినపత్రిక మాజీ ఎడిటర్ సదుర్ల వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు. బంగారు మదన్మోహన్, డి శ్రీనివాసరెడ్డి, బి. లక్ష్మయ్య, కృపాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, గోపాల్ జిరావ్ ల నేతృత్వంలో ఈ ఆత్మీయ మిత్రుల అపూర్వకలయిక అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులు సోమ సుందరం ను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ తమ కుటుంబ వివరాలను ఒక్కొక్కరు వేదిక ద్వారా చెప్పారు. తమతో పాటు చదువుకున్న వారు కొందరు మరణించడం వల్ల వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సదుర్ల వినయ్ కుమార్ విలేకరులతో చెప్పారు. ముఖ్యంగా తమ బ్యాచ్ కు చెందిన వారు పేదరికంతో ఏదైనా ఇబ్బందిలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలని తాము నిర్ణయించామని చెప్పారు. అలాగే వనపర్తి రాజభవనమైన ప్రస్తుత పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని పూర్వం మాదిరిగా పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయదలిచామన్నారు. తదుపరి తమ ఆత్మీయ సమ్మేళనంలో తప్పనిసరిగా తమ కుటుంబ సభ్యులతో కలిసి రావాలని నిర్ణయించామన్నారు. అలాగే 2030 నాటికి బ్యాచ్ 60 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్నందున పెద్ద ఎత్తున ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించామని ఆయన వివరించారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**-షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-ప్రభుత్వ కాలేజీలో మూడు నెలల వరకు ఉచిత భోజనం**

**-అన్నదాత షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్నగర్ జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ ప్రభుత్వ కాలేజీలో మూడు నెలల వరకు ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంత ఖర్చుతో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేదింటి విద్యార్థులు ఉన్నత స్థాయికి చదువు మీద శ్రద్ధ వహించి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ గొప్ప స్థాయికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గొప్ప పేరుతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈనాటి విద్యార్థులను చూసి రేపటి విద్యార్థులు మిమ్మల్ని చూసి గర్వపడాలి బావి భవిష్యత్తుకు పేరును ప్రతిష్టించాలి అని విద్యార్థులకు ఎలాంటి అవసరమైన నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల కోసం నా శక్తివంతంగా కృషి చేస్తానని తెలిపారు ఈ మధురమైన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సీనియర్ పాత్రికేయులు వారి చదువు ఎదుగుదల గురించి విద్యార్థులతో పంచుకొని విద్యార్థులు మంచి బాటలో నడవాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలుపుకున్నారు షాద్నగర్ గవర్నమెంట్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పూర్వ విద్యార్థులు పాత్రికేయులు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే శంకర్ కీ హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో భోజనం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు షాద్నగర్ జర్నలిస్టులు మరియు కార్యకర్తలుపాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు

**-కొందుర్గు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించిన బీఆర్ఎస్ యువ నాయకుడు రవీందర్ యాదవ్**

**-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయంతో జెర్సీల అందజేత**




**షాద్ నగర్ జనవరి 7( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రామీణ క్రీడాకారులకే ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ యువనాయకుడు రవీందర్ యాదవ్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో కొందుర్గు ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రీడాకారుల జెర్సీలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలకు ప్రాధాన్యత పెరుగుతుందని, నేటి తరం యువత క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని కోరారు. క్రీడల పోటీలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని, సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. గత కొన్నాళ్లుగా ప్రతి యేటా గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాజీ ఎంపీటీసీ గోపాల్ పీఏ సీఎస్ డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్ బీఆర్ఎస్ యూత్ వింగ్ కంది రాఘవేందర్ గౌడ్, చీపిరి సాయి యాదవ్, గుడ్డు యాదవ్, కాట్న ఆంజనేయులు, దుమ్మని నవీన్, సాయి, సచిన్, ఆర్గనైజింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారికి వెండి తొడుగు కలిగిన రుద్రాక్ష మాల




**షాద్ నగర్ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వాసవి కన్యకపరమేశ్వరి పంచాయత క్షేత్రం లోని గణపతి స్వామి వారికి నాగిళ్ళ భవాని ప్రసాద్ దంపతులు వెండి తొడుగు కలిగిన రుద్రాక్ష మాల పూజ అనంతరం స్వామి వారికి అలంకరించుట జరిగినది ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ యాదగిరి ప్రధాన కార్యదర్శి కల్వ మురళి, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి సంగమేష్, వ్యాపారవేత్త మలిపెద్ది శ్రీనివాస్, వెంకటేష్ చంద్రశేఖర్ వజ్రాలింగం తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ నియోజకవర్గ అధ్యక్షునిగా గౌరవ రాజుల వెంకటేశ్వరరావు

**-ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవ రాజుల వెంకటేశ్వరరావు**

**-సన్మానించిన షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అగునూరి విశ్వం**



**షాద్ నగర్ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ షాదనగర్ నియోజకవర్గ స్థాయి సమాఖ్యకు శ్రీ చిలుకూరి రామసత్యనారాయణ శర్మ-మాజీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో బ్రాహ్మణ బంధువులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవరాజుల వెంకటేశ్వర రావును షాద్ నగర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అగ్గనూరి విశ్వం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అగ్గనూరి విశ్వం మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గౌరవ రాజుల వెంకటేశ్వరరావు బ్రాహ్మణ పరిషత్ ను అద్భుతంగా నడిపించి, తన అమూల్యమైన సేవలు అందించి, బ్రాహ్మణ పరిషత్ ను పటిష్ట పరిచి పట్టణ వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పేరు తీసుకురావాలని, ఆ పని సఫలీకృతం కావడంలో భగవంతుడు ఆయనకు సదా అండగా నిలబడాలని, బ్రాహ్మణ పరిషత్ సంక్షేమం కోసం ఆయన పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఘుమా రెడ్డి, సిటికేబుల్ ముత్యాలు, వినోద్ ,శివ ఎప్పి , కిట్టు ,మలిపెద్ది సాయి, వై. వరుణ్ భాస్కర్ , మణి పంతులు, భరత్, వేణు గోపాల్ గౌతమ్, హర్ష, సాయి పంతులు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ధన్యవాదాలు



**వెల్దండ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వెల్దండ మండల పరిధిలో మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెల్దండ మండల పరిధిలోని మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ఉద్దేశంతో నిధులు మంజూరు చేయడం జరిగింది 1 వెల్దండ నుండి రాచూర్ రోడ్డు 2 దొంగ రోడ్డు నుండి రాచూర్ తండ వరకు అదేవిధంగా. తిమ్మనోని పల్లి వరకు 3 బైరాపూర్ నుండి అజిలాపూర్ వరకు 4 వెల్దండ నుండి కుప్పగండ్ల నుండి కంటోన్ పల్లి రోడ్డు. బిటి రోడ్డు కు. నిధులు మంజూరు చేయడం జరిగింది వెల్దండ మండలంలోని మట్టిరోడ్లను బీటీ రోడ్లు కు నిధులు మంజూరు చేయడం పట్ల వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపడం జరిగింది సింగల్ విండో డైరెక్టర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వము. ప్రజల వద్దకు పాలనలో భాగంగా మరియు ప్రజా పాలనలో భాగంగా ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక మైలురాయి గత ప్రభుత్వము అప్పుల కుంపటిలో వదిలి వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ప్రజల అవసరాల అనుగుణంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని. వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ వివరించారు

# అమాంతంగా తగ్గిన గుడ్డు ధర



**హైదరాబాద్ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నిలకడలేని కోడి గుడ్డు ధరతో రైతులు డీలా పడుతున్నారు. ముఖ్యంగా గతేడాది నవంబరు, డిసెంబరులో గుడ్డు ధర అశాజనకంగా రూ.6.30పైసలకు చేరింది. ధర పెరిగిందన్న ఆనందం రైతుల్లో ఎంతోకాలం నిలవలేదు. కారణం గుడ్డు ధర అమాంతంగా పడిపోవడమే. ప్రస్తు తం గుడ్డు ధర మార్కెట్‌లో నూతన సవంత్సరం ప్రారంభంలోనే పడిపోయింది. ఇప్పుడు హెూల్ సేల్ ధర రూ.4.75కి పడిపోయింది. విడిగా గడ్డు ధర మార్కెట్‌లో రూ.6నుంచి రూ.7వరకు విక్రయిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కోళ్ల పరిశ్రమ నిర్వాహణ భారంగా మారి మూతపడే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధర 5 నెలలపాటు నిలబడితే పరిశ్రమకు ఉపశమనం కలుగు తుందని నిర్వాహకులు చెబుతున్నారు. కోళ్ల మేతకు వినియోగించే ముడి సరుకు కొరత కూడా తీవ్రంగా ఉండడం తోపాటు వాటి ధర పెరగడంతో మోయలేని భారం పడుతుందని వాపోతున్నారు. ప్రస్తుతం శీతకాలంలో 3 నెలల పాటు గుడ్డు ధర నిలకడగా ఉంటుందని అను కున్న కోళ్ల రైతులు ఆశలపై నూతన సవంత్సర ప్రారంభంలోనే నీళ్ల పడ్డాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 200వరకు కోళ్ల ఫారాలు ఉన్నాయి. వాటిలో 1.3కోట్ల మేర కోళ్లు ఉండగా వాటి నుంచి 1.10 కోట్లమేర గుడ్లు ఉత్పత్తవుతున్నాయి. 60శాతం గుడ్లు మేర పొరుగు రాష్ట్రాలకు ఎగుమతులు అవుతుండగా ఇక్కడ ప్రజలకు 40 శాతం మేర సరఫరా చేస్తున్నారు. నవంబరు నుంచి ఫిబ్రవరి వరకు గుడ్డు ధర నిలకడగా ఉంటే కోళ్ల రైతులు నష్టాల బారి నుంచి కొంతమేర గట్టెక్కేవారు. కానీ ఇప్పుడు గుడ్డు ధర నిలకడగా లేకపోవటం వల్ల నష్టాలు తప్పవని కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుత కోళ్లపరిశ్రమ పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈశాన్యరాష్ట్రాల్లో కోళ్ల పరిశ్రమలు పెరగడం కూడా ఇక్కడ రైతులపై ప్రభావం చూపిస్తుందని వారు చెబుతున్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి ...

## ఓబీసీ మోర్చ డిమాండ్...



**అంబర్పేట్,జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు పరుచాలని డిమాండ్ చేస్తూ అంబర్‌పేట ఓబీసీ మోర్చా ఇంచార్జి బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్ అద్వర్యంలో మండల కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి ఎమ్మార్వో వీర భాయీ కి వినతి పత్రం సమర్పించిడమ్ జరిగింది. కార్యక్రమానికీ ముఖ్య అతిథిలుగా బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్ విచ్చేసి కామారెడ్డి లో బిసి లకు ప్రకటించిన 42% రిజర్వేషన వెంటనే అమలు పరచాలని లేనిచో ఆందోళనలు తీవ్రంగా చేస్తామని అని అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అంబర్‌పేట కన్వీనర్ ఎస్. వెంకట్ స్వామిగౌడ్, కార్పొరేటర్ ఉమా కన్నె రమేష్ యాదవ్, జి మల్లేష్, ఇ.అజయ్ కుమార్, ఎం.శ్యామ్ రాజ్, వనం రమేష్, నాగబుష్ణం చారి, రవీందర్ గౌడ్, కేసరి నర్సింగ్ రావు, సుభాష్ పటేల్, మధు యాదవ్, ఎస్ .నర్సింగ్ రావు, మైలారం రాజు, వెంకటేష్ దయాళ్, ఎంబి.కిషోర్ కుమార్, అనిల్ చారి, అయోధ్య రాములు, బి.ఈశ్వర్, యాదగిరి, రవీందర్ మేరు రమేష్, మధు, కృష్ణ, రాంచందర్ గుప్తా, పెంటమ్ రాజు, దయాకర్ యాదవ్,నవీన్ రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

# జూపల్లి గ్రామంలో గందోత్సవం



**చారకొండ జనవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చారకొండ మండల కేంద్రంలోని జూపల్లి గ్రామంలో ఘనంగా ఖాజాగరీబన్ నవాజ్ గందోత్సవం జరుగుతున్నాయి వీధుల గుండ ప్రజల ఆనంద ఉత్సవాలతో హిందూ ముస్లింలు సోదర భావంతో గందోత్సవాన్ని ఊరేంపుగా తీసుకుంటూ మహబూబ్ స్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు ఈ కార్యక్రమంలో గాజుల కాజా మైనుద్దీన్ కుటుంబ సభ్యులు%ూ ఎ% జమీర్ కుదూస్ మియా సత్య హరిచంద్ర పౌండేషన్ అధ్యక్షుడు రాములు యాదవ్ జూపల్లి భాస్కరరావు యువసేన చారకొండ మండల అధ్యక్షుడు ఎండి రషీద్ అక్రమ్ రహీం మజీద్ ఖాదర్ అబ్బ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# జనవరి 21 నుండి రాజీవ్ గాంధీ 47వ అండర్ - 19 20- 20 ఆల్ ఇండియా డే అండ్ నైట్ క్రికెట్ ఛాంపియన్షిప్..






## -హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

## -వివరాలు వెల్లడించిన విహెచ్ ..

**అంబర్పేట్, జనవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : స్వర్గీయ రాజీవ్ గాంధీ 47 వ అండర్- 19... 20- 20 ఆల్ ఇండియా డే అండ్ నైట్ క్రికెట్ ఛాంపియన్షిప్ జనవరి 21 నుండి జనవరి 24వరకు జరుగుతాయని క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ వి.హనుమంతరావు అన్నారు. ఈ టోర్నీలో శ్రీలంక, మలేషియా, దుబాయ్, బీహార్, విదర్భ, అండమాన్ నికోబార్ క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తమిళనాడు, బెంగళూరు, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర మరియు హర్యానా జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఎల్బీ స్టేడియం విజయ్ ఆనంద్ గ్రౌండ్ అత్తాపూర్ వాటర్ వర్క్స్ లో పోటీలు జరుగుతాయని తెలిపారు. 21 జనవరి అంబర్పేట వాటర్ వర్క్స్ గ్రౌండ్స్ లో తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి దీప దాస్ మున్షి పోటీలు ప్రారంభిస్తారని తెలిపారు. ఫైనల్స్ లోఎల్బీ స్టేడియంలో జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ షంబుల శ్రీకాంత్ గౌడ్, అధ్యక్షులు, ఆది అవినాష్, ధనుంజయ్ గౌడ్, సద్గురు, రజినీకాంత్ లక్ష్మణ యాదవ్, అఫ్సర్ యూసుఫ్ జాయి, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య



**మాడ్గుల్ జనవరి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్** : తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల గిరిజన మోర్చ అధ్యక్షులు నేనావత్ మంగ్త నాయక్ తెలిపారు. రేవంత్ రెడ్డి ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ దాడికి బాధ్యులను ఎవ్వరిని వదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటన వెనుక ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కుట్ర దాగుందని ఆరోపించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోలీస్ అధికారులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించి, బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,దృఢత్వాన్ని ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయి

## -సింగిరెడ్డినిరంజన్ రెడ్డి మంత్రి



**వనపర్తి జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మంగళవారం కంచెరవి కౌన్సిలర్ ఆధ్వర్యములో 6వ వార్డు మెట్ పల్లి శివాజీ యూత్నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. సంతబజార్,పాన్ గల్ టీంల మధ్య టాస్ వేసి ప్రారంభించారు అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారులనుఉత్సాహపరిచారు.కెప్టెన్ ముజీబ్,ఆనంద్ లను అభినందించి గెలుపుఓటములు స్ఫూర్తిగా తీసుకొని ఆడాలని అన్నారు. నిరంజన్ రెడ్డి ని కౌన్సిలర్ కంచెరవి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్,ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్,ఇమ్రాన్,చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్, మాధవరెడ్డి అఖిలేందర్,నందిమల్ల.సుబ్బు, ముద్దు సార్,తోట.శ్రీను మెట్టుపల్లి నాయకులుగట్టన్న,నరసింహ,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసిన జర్నలిస్టులు



**గోపాల్ పేట జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గోపాల్ పేట మండల జర్నలిస్టులు మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిశారు.
గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ఇంటి స్థలాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జర్నలిస్టులకు ఇల్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అందరూ జర్నలిస్టులు పేదలే ఉన్నారని వారు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జర్నలిస్టులకు తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బలరాం, రాధాకృష్ణారెడ్డి, అంజయ్య,ప్రేమ్ కుమార్, వెంకటేష్, ప్రవీణ్ కుమార్, అనిల్, నవీన్, కృష్ణయ్య, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమసాత్ బాపు బోగ్ బండార్ కార్యక్రమం



**మాడ్గుల్ జనవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సోమసాత్ బాపు బోగ్ బండార్ కార్యక్రమం జర్పుల తండా గ్రామ పంచాయతీ లోని జంగు తండా లో నిర్వహించడం జరిగింది.సోమసాత్ బాపు దేవాలయం నుంచి ప్రముఖ పూజారి సీతారాం బావోజి విచ్చేసి పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్, సేవ నాయక్, వెంకట్ రామ్, లక్ష్మ నాయక్, రాగ్య నాయక్, గోపి నాయక్, లచ్చిరాం నాయక్, రూప్ల నాయక్, పాండు నాయక్, జన్యా నాయక్, గోల్య నాయక్, లోక్య నాయక్, లింబుడు నాయక్, బొడ నాయక్, రాములు నాయక్, బిక్కు నాయక్ మరియు తండా వాసులు పాల్గొనడం జరిగింది.